

# News Letter for the month of Dec 2024

Welcome to our monthly newsletter, your go-to source for all the latest updates and happenings across our college. Each issue is packed with exciting news and highlights from various departments, showcasing the vibrant activities and achievements of our students and faculty.

In this edition, you'll find detailed coverage of departmental events, college-wide celebrations, and special days that brought our community together. From academic seminars and workshops to cultural festivals and sports competitions, we capture the essence of our dynamic campus life.




MEMBERS :

- Dr.P. ANNAJI RAO
- Dr.P.Trinadha Rao
- Smt.A.Pavitra
- Sri.P.Dilleswara Rao
- Sri.S.Parameswara rao
- Dr.G.Pooja Bharadwaj

ప్రభుత్వ డిగ్రీ కళాశాల - నరసన్నపేట

# సూచిక

| Date | Activity Name |
|---|---|
| 01-12-2024 | World Aids Day |
| 02-12-2024 | National Pollution Control Day |
| 02-12-2024 | Computer Literacy Day |
| 02-12-2024 | National football games selected-Kerala |
| 02-12-2024 | Discussion about Internship |
| 03-12-2024 | Review meeting with CCE |
| 03-12-2024 | PMKVY 4.0 Final assessment, Skillhub |
| 05-12-2024 | Mid-II Examination for sem -I, 5th - 7th |
| 05-12-2024 | Soil Day and Clean and Green |
| 06-12-2024 | Staff meeting |
| 10-12-2024 | Gender Discrimination Rally and Pledge |
| 10-12-2024 | International Human Rights Day |
| 11-12-2024 | Discussion about AQAR |
| 11-12-2024 | Principal interaction to Internship students |
| 13-12-2024 | Empowering girl students, Govt High School |
| 13-12-2024 | Swarnandhra Vision Document 2047, Principal attended to Vijayawada |
| 14-12-2024 | Aatmarpan Day |
| 14-12-2024 | Gender Discrimination laws,Help line numbers through video presentation |
| 14-12-2024 | National Energy Day |
| 16-12-2024 | Job mela, skill hub |
| 17-12-2024 | Program on Gender Inequality & Discrimination against Girls & Women's |
| 17-12-2024 | Rally on Energy Conservation |
| 17-12-2024 | Rallt on Energy Resources |
| 19-12-2024 | Essay writing & Elocution competition eve of Maths Day |
| 19-12-2024 | Participated students Essay writing & Elocution at GDC (W) |
| 21-12-2024 | National Maths Day |
| 23-12-2024 | National Consumers Day |
| 27-12-2024 | Charless Babbaj B'day celebrations (Computers Day) |
| 27-12-2024 | Interaction to Junior college principal |
| 31-12-2024 | AQAR Submission |

DEC 01

# AIDS DAY RALLY





DEC 02

# COMPUTER LITERCY DAY






DEC 02

# NATIONAL POLUTION CONTROL DAY






DEC 02

# NATIONAL FOOD BALL GAME SELECTEDTO BE HELD IN KARALA







DEC 02


# INTERNSHIP MEETING






DEC 03

# REVIEW MEETING - CCE





# PMKVY 4.0 FINAL ASSESSMENT






DEC 05

# SOIL DAY






DEC 05-07


# MID EXAMS





DEC 6

# INTERNATIONAL HUMAN RIGHTS DAY





DEC 10

# INTERNATIONAL HUMAN RIGHTS DAY






DEC 10

# GENDER DESCRIMINATION RALLY & PLEDGE





DEC 10

# HUMAN RIGHTS - NSS







DEC 11

# AQAR PREPARATION MEET





DEC 11

# INTERACTION TO INTERNSHIP STUDENTS






DEC 13DEC 02

# ATMARPAN DAY






# SWARNANDHRA2047 MEET





DEC 14

# NATIONAL ENERGY DAY






DEC 14

# GENDER DESCRIMINATION LAWS






# EMPOWERING GIRL STUDENTS






DEC 17

# AWARENESS RALLY ON ENERGY CONSERVATION






# AWARENESS RALLY ON ENERGY RESOURCES






# AWARENESS RALLY ON GENDER INEQUALITY AGAINST GIRLS AND WOMEN





# CONSUMER DAY COMPETITIONS - GDC W





# ESSAY WRITING & ELOCUTION -MATHS DEPT






DEC 21

# MATHEMATICS DAY






# CONSUMER CLUB - ESSAY WRITING






# INTERACTION TO JUNIOR COLLEGE PRINCIPAL






DEC 31

# AQAR - SUBMISSION





8:03

విశాలాంధ్ర

## నైపుణ్యాభివృద్ధి ప్రోగ్రామ్స్‌పై విద్యార్థులు దృష్టి సారించాలి



**అంబేద్కర్ యూనివర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్. ప్రొ.ఉదయ్‌భాస్కర్**

విశాలాంధ్ర - నరసన్నపేట : అంబేద్కర్ యూనివర్సిటీ అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి ప్రోగ్రామ్స్‌పై విద్యార్థులు దృష్టి సారించాలని డా.బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్. ఎస్.ఉదయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ, పి.జి కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రొఫెసర్. ఉదయ్‌భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన విద్యా విధానం-2020 ప్రకారం డిజిలాకర్ విధానం ద్వారా విద్యార్థుల ధ్రువీకరణ పత్రంలో ఆన్‌లైన్ విధానంలో అందుబాటులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం కళాశాలలో ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ కోర్సులతో పాటు యం.ఊలో అనవర్స్ కోర్సులు ప్రవేశపెట్టాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్. డా.పి.లత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు దూరభారం లేకుండా ఉన్నత విద్య అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు, డా.గొలివి మోహనరావు, వైస్ ఎంపిపి ప్రతినిధి, పాగోటి రాజారావు, పూర్వ రంగారావులతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఘనంగా హ్యూమన్ కంప్యూటర్ 'శకుంతలాదేవి' జన్మదినం**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్, డా.పి.లత ఆధ్వర్యంలో హ్యూమన్ కంప్యూటర్, హ్యూమన్ కాలిక్యులేటర్, శకుంతలాదేవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.లత మాట్లాడుతూ చిన్న వయస్సు నుండే సొంత ద్వారా గణితంలో అత్యున్నత స్థాయికి ఎదిగారని, 13అంకెల సంఖ్యను మరో 13అంకెల సంఖ్యతో గుణకారం ద్వారా విలువలు క్షణాల్లో చెప్పగలగటం ద్వారా గిన్నిస్ ఆఫ్ బుక్ రికార్డు సాధించారని ఆమె సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర అధ్యాపకులు, వై.రాంబాబు, కళాశాల అధ్యాపక సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవ కంప్యూటర్ శకుంతలా దేవి

నరసన్నపేట, న్యూస్‌టుడే: గిన్నిస్ బుక్‌లో స్థానం సాధించిన శకుంతలాదేవి ప్రతి విద్యార్థికి ఆదర్శం కావాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లత అన్నారు. మానవ కంప్యూటర్‌గా ఖ్యాతి పొందిన శకుంతలా దేవి జయంతి సందర్భంగా కళాశాలలో సోమవారం సదస్సు జరిగింది. అధ్యాపకుడు రాంబాబు పాల్గొన్నారు.

## రామన్ పరిశోధనలు యువతకు ఆదర్శం

నరసన్నపేట, న్యూస్‌టుడే: నోబెల్ బహుమతి గ్రహీత సీవీ రామన్ పరిశోధనలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. సీవీ రామన్ జయంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జి.రవికుమార్ పాల్గొని రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యాపకుడు ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మీ 24 న్యూస్ | నరసన్నపేట
మండల వార్త

## నరసన్నపేట:ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం




మీ24న్యూస్, డిసెంబర్ - 23 నర్సన్నపేట:స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ మరియు ఎకనామిక్స్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపల్ డాక్టర్ పి.లత మాట్లాడుతూ అందరికీ హక్కులు ఉన్నట్లుగానే వస్తువులు,సేవా రంగంలో భారతదేశంలో 1986చట్టాన్ని చేసి వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చారని తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఎకనామిక్స్ అధ్యాపకులు అన్నాజిరావు,కామర్స్ అధ్యపకురాలు పల్లవి ఉన్నారు.


వేగవంతమైన నరసన్నపేట మండల వార్తల కోసం డౌన్లోడ్ మీ24న్యూస్(Mee24News) యాప్






శ్రీకాకుళం జిల్లా వార్తలు.. వే2న్యూస్‌లో డౌన్లోడ్ way2news way2.co/j7dzbp


**నరసన్నపేటలో జాతీయ వినియోగదారుల దినోత్సవం**

నర్సన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్, ఎకనామిక్స్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డా.పి.లత మాట్లాడుతూ.. అందరికీ హక్కులు ఉన్నట్లుగానే వస్తువులు, సేవారంగంలో భారతదేశంలో 1986 చట్టాన్ని చేసి వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చారని విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు అన్నాజిరావు, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

మీ24న్యూస్ **నరసన్నపేట** మండల వార్త

## ఘనంగా గణిత దినోత్సవం కార్యక్రమం



**మీ24న్యూస్, డిసెంబర్ - 21** నర్సన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర లెక్చరర్ శ్రీనివాస్రావు ఆధ్వర్యంలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ జన్మదినం సందర్భంగా శనివారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ డా.పి.లత మాట్లాడుతూ...మానవ నిత్యజీవిత సమస్యల పరిష్కారంలో గణితం సహాయపడుతుందని,ఈ సృష్టి అంతా గణితం సూత్రాలు పై ఆధారపడి పనిచేస్తాయని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో అధ్యాపకులు/ అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

వేగవంతమైన నరసన్నపేట మండల వార్తల కోసం డౌన్లోడ్ మీ24న్యూస్(Mee24News) యాప్




## నరసన్నపేట: విద్యార్థుల ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీని చేపట్టారు. ఆదివారం నిర్వహించిన ఈ ర్యాలీలో భాగంగా స్థానిక ప్రిన్సిపల్ డాక్టర్ పి లత మాట్లాడుతూ.. గత నెల 25వ తేదీ నుంచి నేటి వరకు పలు కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజలలో అవగాహన కల్పించే దిశగా రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

02:29 pm,1st Dec 2024



**నరసన్నపేట** : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత వారం రోజుల నుండి ఎయిడ్స్‌పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులు ఆదివారంతో ముగిసాయి. కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ వారు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు, రంగోలి పోటీలు నిర్వహించటమే కాక, విద్యార్థులచే హెచ్ఐవిపై పోస్టర్ ప్రెజెంటేషన్ నిర్వహించారు. అంతేకాక కళాశాల నుండి ఎయిడ్స్ దత్తత గ్రామం అయిన స్థానిక హనుమాన్‌నగర్, ఆర్.టి.సి కాంప్లెక్స్ వరకూ ర్యాలీతో పాటు మానవహారం నిర్వహించారు. ప్రపంచ ఎయిడ్ వ్యాధి దినోత్సవం సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, శాంతిహేమ్, ఎన్ఎస్ఎస్ పివోలు, ఢిల్లేశ్వరరావు, నాగరాజు, రెడ్ రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్, డా.పూజ భరధ్వాజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరం

నేటి సమాజంలో ఏ విషయం పైన దృష్టి సారించాలన్న కంప్యూటర్ తోనే ముందుకు వెళ్ళటం జరుగుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ లత తెలిపారు. సోమవారం నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ లిటరసీ డే పురస్కరించుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంప్యూటర్ లేనిదే ముందుకు సాగలేని పరిస్థితి మనకి ఉందని, అయితే దీనివలన యువత ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఫుట్ బాల్ ఛాంపియన్షిప్ కు ఎంపికైన విద్యార్థులు




**మీ24న్యూస్, డిసెంబర్ - 02** నరసన్నపేట:ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు చదువుతున్న 5 మంది విద్యార్థులు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఫుట్ బాల్ ఛాంపియన్షిప్2024-25కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా. పి. లత సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలు 21/12/2024నుండి 28/12/204 మధ్య కేరళ రాష్ట్రంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు.తమ కళాశాల విద్యార్థులు ఎంపిక పట్ల ఫిజికల్ డైరెక్టర్ కే.భోగేశ్వరరావు ప్రిన్సిపాల్ మరియు తోటి అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.




## నరసన్నపేట: ప్రభుత్వడిగ్రీకళాశాలలో కంప్యూటర్ లీటరసి డే నిర్వాహణ

స్థానిక నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో కంప్యూటర్ లీటరసి డే సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హరజరైన ప్రిన్సిపాల్ డా. పి. లత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ ప్రజల్లో కంప్యూటర్ టెక్నాలజీ వినియోగం పెంపొందించడం,కంప్యూటర్ వినియోగం పై చైతన్యం పరచడం ఈ దినం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల

సూర్య
9493470188

## ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం



నరసన్నపేట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో కంప్యూటర్ అక్షరా స్యతా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సి పల్ డాక్టర్ పి. లత మాట్లాడుతూ 2001 సంవత్సరం నుండి భారత దేశంలో కంప్యూటర్ టెక్నాలజీ వినియోగం పెంపొందించేందుకు, స్త్రీలకు పిల్లలకు విద్యార్థులకు కంప్యూటర్ వినియోగంపై చైతన్యపరచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ శాంతిహెమ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి సంస్కృతి నాగరికత వికాసానికి కంప్యూటర్ వినియోగం పెరగాలని అన్నారు. తెలుగు ఉపన్యాశులు డాక్టర్ జి రవికుమార్ మాట్లాడుతూ విద్యారంగం సమాచార రంగం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం కంప్యూటర్ వినియోగం పెరగడమే అని తెలియజేశారు. కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ పి త్రినాధరావు మాట్లాడుతూ కంప్యూటర్ విజ్ఞానముతో నేడు కృత్రిమ మేధస్సు రూపొందించబడిందని ప్రస్తుతం మానవులు స్వయం ఆలోచనలతో సమయస్ఫూర్తితో చేసే అన్ని పనులను భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు ద్వారా కంప్యూటర్ విజ్ఞానంతో యంత్రాలు పని చేస్తాయని అన్నారు. కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




## సౌత్ జోన్ ఫుట్‌బాల్ పోటీల్లో నరసన్నపేట విద్యార్థులు

కేరళ రాష్ట్రం కాలికట్‌లో జరగనున్న సౌత్ జోన్ ఫుట్‌బాల్ పోటీలకు నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డాక్టర్ పి లత తెలిపారు. సోమవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల ఎంపికపై ఆనందం వ్యక్తం చేశారు. పోటీలు ఈ నెల 21 నుంచి 28 వరకు జరగనున్నాయని పేర్కొన్నారు. వీరిని అధ్యాపకులు అభినందించారు.

04:32 pm,2nd Dec 2024

## ఫుట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఫుట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 21 నుంచి 28 వరకు కేరళ లోని కాలికట్‌లో ఫుట్‌బాల్ ఛాంపి యన్‌షిప్ పోటీలు జరగనున్నాయి. ఆంధ్ర, తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ రాష్ట్రాల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తుండగా, ప్రభుత్వ డిగ్రీ కళా శాల విద్యార్థులు కె. నితిన్, వసంత్, భరత్, జస్వంత్‌లు పాల్గొంటారని ప్రిన్సిపల్ లత తెలిపారు.

# సౌత్ జోన్ ఫుట్‌బాల్ పోటీలకు విద్యార్థులు



**పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపకులు**

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలల్లో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు సౌత్‌జోన్ స్థాయి ఇంటర్ యూనివర్సిటీ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. కె.నితిన్, వసంత్, భరత్, జస్వంత్‌తో పాటు మరో విద్యార్థి కళాశాల నుంచి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పి.లత తెలిపారు. ఈనెల 12వ తేదీ నుంచి 28వ తేదీ వరకూ కేరళ రాష్ట్రం కాలికట్‌లో యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ వారు సౌత్ జోన్ స్థాయి ఫుట్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ, తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొనున్నట్లు వెల్లడించారు. తమ కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు పోటీలకు ఎంపికవ్వడం అభినందనీయమన్నారు. వీరికి ఉత్తమ శిక్షణ ఇవ్వాలని ఫిజికల్ డైరెక్టర్ భోగేశ్వరరావుకు సూచించారు.




**నరసన్నపేట: ప్రభుత్వ డిగ్రీ కళశాలలో కాలుష్య నియంత్రణ దినోత్సవం**

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. పి.లత మాట్లాడుతూ.. మధ్యప్రదేశ్‌లో భోపాల్ దుర్ఘటన అనంతరం ప్రతీ ఏటా ఈ కార్యక్రమాన్ని చేపడతున్నమన్నారు. కాలుష్యంతో అనర్థాలను, నియంత్రించే చర్యలను వివరించారు. అధ్యాపకులు శాంతి హేమ్, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.




**నరసన్నపేట: స్త్రీలను గౌరవించే సంస్కృతి ఇంటి నుండే ప్రారంభం కావాలి**

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ&పీజీ కళాశాలలో మంగళవారం మహిళా సాధికారత సెల్ వారి ఆధ్వర్యంలో పిల్లలు స్త్రీలు పట్ల వివక్షత- మానవ హక్కుల సాధనలో భారత రాజ్యాంగం పాత్ర అనే అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి లత మాట్లాడుతూ బాలికల పట్ల, స్త్రీల పట్ల గౌరవం ఇచ్చే సంస్కృతి ఇంటినుండే ప్రారంభం కావాలని, భారత రాజ్యాంగం కల్పించిన చట్టం ముందు అందరు సమానమే అనే భావనను గౌరవించాలని సూచించారు.




**నరసన్నపేట: మానవ హక్కుల దినోత్సవంపై ర్యాలీ**

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..1948లో ఐక్యరాజ్యసమితి ప్రకటన మేరకు డిసెంబర్ 10వ తేదీన ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.




## నరసన్నపేట: మానవుల కనీస అవసరలే మానవ హక్కులు

నరసన్నపేట ప్రభుత్వడిగ్రీ&పీజీ కళాశాల యందు విశ్వ మానవ హక్కు దినం సందర్భంగా మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ డా. పి. లతా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు ఎంతో ఉన్నతమైనవని, మనిషికి కావాల్సిన కనీస అవసరాలే మానవ హక్కులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి. ఓ నాగరాజు, ఢిల్లేశ్వరరావు, అధ్యాపకులు/అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.




**నరసన్నపేటలో ఈ నెల 16న జాబ్ మేళా**

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 16న మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత తెలిపారు. గురువారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా జరుతుందన్నారు. SSC,INTER, DEGREE అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.



# నరసన్నపేట డిగ్రీ కళాశాలలో మినీ జాబ్ మేళా

ప్రిన్సిపాల్ డా॥ లత

నరసన్నపేట : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి నుంచి డిగ్రీ, విద్యార్హత కలిగి 19 నుంచి 28 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువత పురుషులకు ఉద్యోగ కల్పనలో భాగంగా "మినీ జాబ్ మేళా" కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నరసన్నపేట నందు తే 16-12-2024 ది సోమవారం నాడు ఉదయం 9.30 గం.ల నుంచి నిర్వహించబడుతున్నట్లు కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.లత మరియు స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి ఉరిటి సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ మేళా లో హెటెరో, భారత్ ఫైనాన్షియల్ లిమిటెడ్, విరాట్ మాడీ సోలార్ సిటీ అను 3 కంపెనీలు పాల్గొని అర్హత మరియు ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుంది. 3 కంపెనీలకు సంబంధించి ఇంటర్వ్యూలకు పురుషులు మాత్రమే అర్హులు. కావున అర్హత కలిగిన నిరుద్యోగ యువత వారి వారి విద్యార్హత పత్రాలు నకలు, ఆధార్ కార్డు నకలు, 3 బయోడేటా పత్రాలు, 2 పాస్పోర్ట్ సైజు ఫోటోలతో హాజరయ్యి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరడమైనది మరిన్ని వివరాలకు 9949900672 నెంబర్కు సంప్రదించగలరు

నరసన్నపేట - న్యూస్ ఎక్స్‌ప్రెస్

మన నరసన్నపేట
న్యూస్ ఎక్స్‌ప్రెస్




## నరసన్నపేట: మహిళల వివక్షత పై అవగాహనా కార్యక్రమం

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిలుగా హాజరైన డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ శాంతి హేమ్, స్త్రీ సాధికారత సెల్ ప్రతినిధి పూజ భరద్వాజ్ మాట్లాడుతూ మహిళల వివక్షత పై ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు చైతన్యవంతం కావాలని పిలుపునిచ్చారు. అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి విద్యార్థినులకు విపులంగా వివరించారు.

మీ 24 న్యూస్ | నరసన్నపేట
మండల వార్త

## నరసన్నపేట:మహిళలు వివక్షత పై అవగాహనా కార్యక్రమం



మీ24న్యూస్, డిసెంబర్ - 13 నరసన్నపేట:ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు చైతన్య కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిధిలుగా హాజరైన డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ శాంతి హేమ్, స్త్రీ సాధికారత సెల్ ప్రతినిధి పూజ భరద్వాజ్ మాట్లాడుతూ... మహిళల వివక్షత పై ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు చైతన్యవంతం కావాలని పిలుపునిచ్చారు.అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య వ్యత్యాసాలు గూర్చి విద్యార్థినులకు విపులంగా వివరించారు.

వేగవంతమైన నరసన్నపేట మండల వార్తల కోసం డౌన్లోడ్ మీ 24 యాప్ (Mee24News) యాప్




## నరసన్నపేట: ఘనంగా ఆత్మార్పణ దివాస్




## నరసన్నపేట: మహిళల వివక్షతపై అవగాహన కార్యక్రమం

మహిళల వివక్షతపై ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థినిలు చైతన్యవంతం కావాలని 'స్త్రీ సాధికారిక సెల్' ప్రతినిధి, డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు పూజ భరద్వాజ పిలుపునిచ్చారు. నరసన్నపేట డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌ఛార్జి

మీ 24 న్యూస్ | నరసన్నపేట
మండల వార్త

## నరసన్నపేట డిగ్రీ కళాశాలలో ఘనంగా ఆత్మ అర్పణ దివాస్ కార్యక్రమం




**మీ24న్యూస్, డిసెంబర్ - 15** ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు చరిత్ర అధ్యాపకులు పి.సిహెచ్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆత్మ అర్పణ దివాస్ ను ఆదివారం ఘనంగా నిర్వహించారు.మొదటిగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ప్రిన్సిపాల్ డా.పి.లత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,అమరజీవి త్యాగ ఫలితంగా భాషాప్రయోక్త రాష్ట్రము ఏర్పాటుకు పునాది వేశారని తెలియజేశారు.ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.శాంతి హెమ్,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులున్నారు.

## ఘనంగా 'ఆత్మ అర్పణ దినోత్సవం'

విశాలాంధ్ర -నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఆత్మ అర్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్, శాంతి




హేమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగువారు అనుభవించిన వివక్షతను, అభద్రతను వ్యతిరేకిస్తూ ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని 58రోజులు నిరవధికంగా నిరాహార దీక్ష చేసి, ప్రాణ త్యాగం ద్వారా అక్టోబర్ 1వ తేదీ 1953వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు జరిగిందన్నారు. అనంతరం చరిత్ర అధ్యాపకులు, పి.సిహెచ్.వేంకటేశ్వరరావు మాట్లాడుతూ అమరజీవి త్యాగఫలితంగా భాషా ప్రయోక్త రాష్ట్రం ఏర్పాటుకు పునాది వేశారన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించి, విజేతలకు ఇంఛార్జ్ ప్రిన్సిపాల్, శాంతిహేమ్ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళాకు స్పందన

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు స్పందన చేకూరింది. మొత్తం 44మంది అభ్యర్థులు పాల్గొనగా, వారిలో 19 మంది ఉద్యోగాలు పొందారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మూడు సంస్థలు పాల్గొన్నాయి. ఇంచార్జి ప్రిన్సిపల్ శాంతిహేమ్, అధ్యాపకులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట







## నరసన్నపేట: స్త్రీ వివక్షతపై అవగాహనా కార్యక్రమం




## నరసన్నపేట: అమరజీవిని స్మరించుకోవాలి

పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్ ఛార్జి ప్రిన్సిపల్ శాంతి హేమ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. .ఆంధ్రా రాష్ట్ర అవతరణ కోసం

## స్త్రీలను దేశ రెండవ పౌరులుగా చూడరాదు




విశాలాంధ్ర-నరసన్నపేట : స్త్రీలను దేశంలో రెండవ పౌరులుగా చూడరాదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత అన్నారు. మంగళవారం కళాశాల స్త్రీ సాధికారిత సెల్ ఆధ్వర్యంలో బాలికలు, స్త్రీలపై జరుగుతున్న వివక్షతపై కళాశాల దత్తత గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, డా.లత మాట్లాడుతూ స్త్రీ, పురుష సమానత్వం సాధించుటకు చట్టాలతో పాటు ప్రజల మానసిక పరిపక్వత, వికాసం అవసరమన్నారు. నేడు స్త్రీలపై జరిగే అత్యాచారాలు, గృహహింస, స్త్రీ అక్రమ రవాణా, బలవంతపు వివాహాలు, లైంగిక వేధింపులు తదితర దుష్ట చర్యలు అనాగరిక చర్యలని అన్నారు. అనంతరం స్త్రీ సాధికారిత సెల్ కో-ఆర్డినేటర్, పూజా భరద్వాజ్ మాట్లాడుతూ సమాజంలో విద్య, దైవభక్తి, నైతిక విలువలు పెంపొందే కార్యక్రమాలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వివిధ చట్టాలను గూర్చి వివిధ నేరాలకు విధించిన శిక్షలు గూర్చి ప్రజలకు తెలియచేయాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పట్టణంలో పెద్దపేట, ఆదివారపుపేట, కలివరపుపేట వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## నరసన్నపేట: "శక్తి వనరులు పరిరక్షణ అంటే.. సహజవనరులని రక్షించుకోవడమే"

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు.. స్వర్ణంధ్ర @2047లో భాగంగా శక్తి వనరుల వినియోగంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఇంటింటికి వెళ్లి విద్యుత్ వినియోగంలో పాటించవలసిన నియమాలు, పద్ధతులు గురించి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీడీఈ విభాగం ఆచార్యులు శ్రీ విద్య సారథ్యం వహించగా.. ప్రిన్సిపాల్ లత మాట్లాడుతూ.. శక్తి వనరులు పొదుపు చేయడమంటే ప్రకృతిని, సహజవనరులను పరిరక్షించుకోవడమేనని సూచించారు. తక్కువ చూపించు

మీ 24 న్యూస్ | నరసన్నపేట
మండల వార్త

## నరసన్నపేట:ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీ నిర్వహణ




4న్యూస్, డిసెంబర్ - 19 స్థానిక న్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శక్తి రుల వినియోగంపై అవగాహనా క్రమంలో భాగంగా బిసిడిఈ(బోర్డు ఫర్ మ్యూనిటీ డెవలప్మెంట్ త్రు ఎడ్యుకేషన్ ) ఆధ్వర్యంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ తి హేము కళాశాల విద్యార్థులకు "శక్తిని చేయు పద్ధతులు" అనే అంశం పై సరచన పోటీలను గురువారం హించారు.విద్యార్థిని,విద్యార్థులు ఎంతో క్తిగా ఈ పోటీలో పాల్గొన్నారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేటర్ పి.శ్రీవిద్య, రేయ్యమ్మా, పల్లవి,పవిత్ర తదితరులున్నారు.

## వినియోగదారుల్లో చైతన్యం అవసరం



నరసన్నపేట: ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు

టెక్కలి పట్టణం, నరసన్న పేట, న్యూస్‌టుడే: వినియోగదారుల్లో హక్కులపై చైతన్యం అవసరమని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పుర స్కరించుకుని కళాశాలలో సదస్సు నిర్వహించారు. అధ్యాపకులు రామారావు, కోటేశ్వరరావు, హేమరాజు, త్రినాథరావు, మల్లేశ్వరరావు, లోకేశ్వరరావు, తేజోవతి పాల్గొన్నారు. ● నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ లత, అధ్యాపకులు పల్లవి, అన్నాజీరావు పాల్గొన్నారు.

మీ 24 న్యూస్ | నరసన్నపేట
మండల వార్త

## నర్సన్నపేట:శక్తి వనరులు పరిరక్షణ -పొదుపు పై అవగాహన కార్యక్రమం




**మీ24న్యూస్, డిసెంబర్ - 17** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు స్వర్ణంధ్ర @2047లో భాగంగా బీసీడీఈ విభాగం ఆచార్యులు పి. శ్రీవిద్య సారథ్యంలో శక్తి వనరుల వినియోగంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ప్రిన్సిపాల్ డా.పి.లత మాట్లాడుతు,శక్తీ వనరులు పొదుపు చేయడమంటే ప్రకృతిని,సహజవనరులని పరిరక్షించుకోడమేనని సూచించారు.దీనిలో భాగంగా నరసన్నపేట,ఆదివార పేట,మొదలైన వీధుల్లో ఉన్న ఇళ్లను విద్యార్థులు సందర్శించి విద్యుత్వినియోగ పద్ధతుల గురించి ప్రజలకు వివరించారు.




## నరసన్నపేట: ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

నర్సన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో.. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ జన్మదినం సందర్భంగా శనివారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ డా. లత మాట్లాడుతూ.. నిత్యజీవిత సమస్యల పరిష్కారంలో గణితం సహాయపడుతుందని.. ఈ సృష్టి అంతా గణితం సూత్రాలపై ఆధారపడి పనిచేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు. తక్కువ చూపించు




## నరసన్నపేట:ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

విశాలాంధ్ర

## ఘనంగా వినియోగదారుల దినోత్సవం



విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం వినియోగ దారుల దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. కళాశాల ప్రిన్సిపాల్. డా.పి.లత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లా డుతూ ప్రతీ మనిషి ఉత్తత్తి దారుడే కాకుండా వినియోగ దారుడేనని తెలిపారు. అలాగే వినియోగ దారుడు తాను కొనుగోలు చేసిన వస్తువు సక్రమంగా లేనప్పుడు అమ్మకం దారుడు నుండి నష్టపరిహారం పొంద వచ్చున్నారు. అనంతరం అర్ధ శాస్త్ర అధ్యాపకులు, ఏ.పల్లవి, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు, పి.అన్నాజీరావు మాట్లాడుతూ ప్రతీ వినియోగదారుడు తన నష్టపరిహారాన్ని స్వయంగా గాని, స్వచ్ఛంద సంస్థల ద్వారా కమీ షనర్‌ను సంప్రదించ వచ్చున్నారు. సమా వేశానికి ముందు కళాశాల అధ్యాపకులు, విద్యార్ధులు ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విధ్యార్ధులు పాల్గొన్నారు.

## జాతీయ వినియోగదారుల దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు




నరసన్నపేట, డెక్కన్ న్యూస్ : నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఎకనామిక్స్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం ఘనంగా




## నరసన్నపేట: ఘనంగా చార్లెస్ బాబ్బేజ్ జయంతి

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో కంప్యూటర్ పితామహుడైన చార్లెస్ బాబ్బేజ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. లత మాట్లాడుతూ. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా ఉపయోగించుకుని యువత దేశ నిర్మాణాత్మక ప్రగతికి దోహదపడాలని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శాంతి హెమ్, పి. త్రినాథరావు, వాసుదేవరావు తదితరులు



శ్రీకాకుళం జిల్లా వార్తలు.. వే2న్యూస్‌లో. డౌన్లోడ్ way2news way2.co/d7f22a

## నర్సన్నపేట: ఘనంగా జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమం

నర్సన్నపేట ప్రభుత్వడిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో గణితశాస్త్రవేత్త అయిన శ్రీనివాస్ రామానుజన్ జన్మదినం సందర్భంగా శనివారం జాతీయ గణితదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.పి.లత మాట్లాడుతూ.. మానవ నిత్య జీవిత సమస్యల పరిష్కారంలో గణితం సహాయపడుతుందని, ఈ సృష్టి అంతా గణితసూత్రాలపై ఆధారపడి పనిచేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులున్నారు.

03:44 pm,21st Dec 2024

మీ24న్యూస్ | నరసన్నపేట
మండల వార్త

## నర్సన్నపేట:ఘనంగా కంప్యూటర్ పితామహుడు జయంతి



మీ24న్యూస్, డిసెంబర్ - 27 స్థానిక నర్సన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో కంప్యూటర్ పితామహుడైన చార్లెస్ బాబ్బేజ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ డా. పి.లత మాట్లాడుతూ...సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా ఉపయోగించుకుని యువత దేశ నిర్మాణత్మక ప్రగతికి దోహదపడాలని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శాంతి హెమ్,పి.త్రినాథరావు,వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

Thank you!